పిడుగుపాటు కు గిరిజన మహిళ మృతి

విశాలాంధ్ర- శృంగవరపు కోట: శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుకు గురై ఓ గృహిణి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికలు తెలిపిన సమాచారం ప్రకారం, సి.బోయిన చెల్లమ్మ (వయసు సుమారు 40), తన భర్త కొత్తయ్యతో కలిసి సుద్దగరువు, ఎస్.కోట డంపింగ్ యార్డ్ పైన, వలస వచ్చి నేటికి 15 సంవత్సరాలు గా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సాయంత్రం 5.30 గంటల సమయంలో ఆకస్మికంగా వర్షం కురవడంతో, చెల్లమ్మ పిడుగుపాటుకు గురైంది. పోడుకు వెళ్లి ఇంకా రాలేదని అనుమానం వచ్చిన పక్కింటి వారు రాత్రి 7.30 ప్రాంతంలో వెతికే క్రమంలో, ఓ పాకలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. దురదృష్టవశాత్తు ఆమెతో పాటు పెంపుడు పిల్లి కూడా అక్కడే పిడుగుపాటుకు బలి అయింది.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర -రేగిడి: గ్రీన్ ఆంధ్రప్రదేశ్ సాధన కు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపిడిఓ శ్యామలకుమారి కోరారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా అధికారులకు, సిబ్బందికి, క్లాప్ మిత్రలకు గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశం పై అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ, మానవహారం, ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.సమావేశం లో ఆమె మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద విరివిగా మొక్కలు నాటాలని కోరారు.ఇంటి పరిసరాలలో, ఇంటిపైన కూరగాయల మొక్కలను పెంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణ సమతుల్యత కు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఈవోపిఆర్డి వి జగన్నాధరావు,ఎమ్ఈఓ ఎంవీ ప్రసాదరావు, జెఈ లు జి. శ్రీచరణ్,సురేష్,ప్రకాష్,స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ పద్మ,ఎపిఓ ఎస్‌హరనాథ్, ఏపీఎం బి గోవిందరావు, ఉపాధి హామీ, వెలుగు, విద్యా శాఖ,మండల సిబ్బంది పాల్గొన్నారు.

చామలాపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని చామలాపల్లి గ్రామంలో ఉచిత పశు గర్భ కోశ ఆరోగ్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి అన్నారు. అలాగే చామలాపల్లి, వెంకయ్యపాలెం,పోతుబండిపాలెం గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను పర్యవేక్షించారు.ఈ పశు వైద్య శిబిరంలో రైతులకు వర్షాకాలంలో పశువులు మరియు జీవాల యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశుగ్రాస పెంపకం వలన కలిగే లాభాలు మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

ఆరికతోటలో పొలంబడి

విశాలాంధ్ర -రామభద్రపురం: రైతులు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడాలని వ్యవసాయ అధికారి అమరశివ అన్నారు. శనివారం ఆరికితోట గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మాట్లాడారు. ఎరువులు తక్కువమాత్రాలో వేయాలని సూచించారు. రెండవ దఫా ఎరువులు వేసేటప్పుడు నానో 500 మిల్లీమీటర్లు వాడితే సరిపోతుందని అన్నారు. అలాగే అధికంగా ఎరువులు వాడటం వలన భూమి సారవంతం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారికి తోట రైతు సేవా కేంద్రం సిబ్బంది శరత్, రైతులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల నిరసన

విశాలాంధ్ర -చీపురుపల్లి : చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో డాక్యుమెంట్ రైటర్ గా పనిచేస్తున్న పలువురు శనివారం నాడు రెండో రోజు పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సమస్యల మీద వారు కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ సబ్ రిజిస్టర్ టీవీ కె.ఎస్.ఎన్ లక్ష్మణరావు కి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు కొప్పులు కాశి విశ్వేశ్వరరావు, గంట్యాడ విష్ణుమూర్తి, ఎలకల సూరిబాబుతో పాటు పలువురు డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు రైలు..

కే పాలవలసలో అంగన్వాడి ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర -గరివిడి: మండలంలో కుమారం పాలవలస గ్రామంలో ఈరోజు స్వస్తినారి సురక్ష పోషణ్ అభియాన్ కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ఈ శిబిరం ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది. శిబిరంలో అంగన్వాడి కార్యకర్తలు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను స్టాల్ రూపంలో ప్రదర్శించి, సమతుల ఆహారం ప్రాధాన్యం ప్రజలకు వివరించారు. వైద్య బృందం గ్రామస్థులకు క్యాన్సర్ టెస్టులు, రక్తపరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందులు కూడా పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ప్రసాద్ రావు, బొండపల్లి పిహెచ్సీ డాక్టర్ అనిల్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, పిహెచ్సీ హెచ్‌వి భూలోకమ్మ, ఎమ్మెల్సీ భవాని, స్కూల్ హెచ్‌ఎం సత్యనారాయణమూర్తి, మెడికల్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామస్థులు ఈ శిబిరంలో వైద్య సేవలను పొందడమే కాకుండా ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యుల సూచనలు అందుకున్నారు. ప్రజలలో ఆరోగ్య చైతన్యం పెంపొందిం చడంలో ఈ శిబిరం ముఖ్యపాత్ర పోషించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ లో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర -మెంటాడ : రాష్ట్రాన్ని శుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెంటాడ యం.పి.డి.ఓ గొల్లపల్లి పార్వతి పిలుపునిచ్చారు. శనివారం మెంటాడ మండల సచివాలయంలో స్వచ్ఛత మండలాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలతో చర్చించి సహకారం కోరారు. ఈ సందర్భంగా మెంటాడలో ర్యాలీ నిర్వహించి సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. రాష్ట్రాన్ని శుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలో అగ్రస్థానంలో నిలిపే కృతనిశ్చయంతో ప్రభుత్వం "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమం చేపట్టిందని యం.ఆర్.ఓ. అరుణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఏఓ భానుమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో విమలకుమారి, ఏపియమ్ అన్నపూర్ణ, ఏపీవో చిన్నప్పయ్య, పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ, వ్యవసాయ శాఖ ఏఈఓ ప్రియదర్శిని, టిడిపి నాయకులు రెడ్డి రాజగోపాల్, సీనియర్ అసిస్టెంట్ శర్మ, ఏఎన్ఎం సంతోషి, మహిళా పోలీసు, ఆశావర్కర్లు, గ్రీన్ అంబాసిడర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిరాకిల్ కళాశాల అధ్యాపకునికి జాతీయ స్థాయి పురస్కారం

విశాలాంధ్ర -భోగాపురం : మండలంలో మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. రవిబాబు ప్రతిష్ఠాత్మక నేషనల్ టీచర్స్ డే అవార్డ్స్-2025లో "బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్" టీచింగ్ అవార్డును అందుకున్నారు. కౌన్సిల్ ఫర్ స్కిల్ అండ్ కాంపిటీషన్ ఈ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అర్జున్ రావు, డీన్ బి. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, సీనియర్ అధ్యాపకులు హుస్సేన్, చల్లా త్రినాధరావు తదితరులు, అధ్యాపకేతర సిబ్బంది ఆయనను అభినందించారు.

ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యం

- రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్
- గంట్యాడలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-గంట్యాద: ప్రజలకు ఆరోగ్య కరమైన వాతా వరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర సాధనకు తమవంతు కృషిచేస్తామని సభికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మండల పరిషత్ వద్దా, సచివాలయం వద్దా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, అహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన పరిస రాలను ఏర్పాటు చేసి, తద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతీనెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రం చేయడం, కాలువలను శుభ్రం చేయడం, మొక్కలను నాటడం తదితర పర్యావరణ పరిరక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ కు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యాధులు సోకకముందే, వాటిని నివారించడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయంలో పేరుకుపోయిన సుమారు 83 లక్షల టన్నుల చెత్తను తమ ప్రభుత్వం తొలగించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసిందని తెలిపారు. ప్రజలంతా తమ ఇంటితోపాటు, పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ దినకర్, డిపిఓ మల్లికార్జునరావు, ఎంపిపి పి.హైమావతి, జెడ్‌పిటిసి వర్రి నర్సింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ జైహింద్ కుమార్ ఇంచార్జ్ ఎంపిడిఓ రాములమ్మ, తహసీల్దార్ నీలకంతేశ్వరరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పిల్లలకు ఊబకాయం తెచ్చే ఆహార అలవాట్లకు దూరంగా ఉంచండి : సీడీపీఓ జాగాన విజయలక్ష్మి

విశాలాంధ్ర -బొబ్బిలి : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషన్ మహా కార్యక్రమం అవగాహన కార్యక్రమం కు చిన్నారులు తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. శనివారం మండలం లోని పిరిడి అంగన్వాడి కేంద్రాలలో సీడిపిఓ జాగాన విజయలక్ష్మి ప్రీస్కూల్ పిల్లలకు గుర్తింపు క్రియేట్ చేయడం.అంగనవాడి టీచర్స్.హెల్పర్లు ఆయుష్మాన్ భారత్ కార్డులు డౌన్లోడ్ కార్యక్రమంలో పాల్గొని స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా పిరిడి పీహెచ్సీ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ జాగాన విజయలక్ష్మి హాజరై గర్భవతులు బాలింతలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలు తీసుకోవలసిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు. చిరుధాన్యాలతో తయారుచేసిన పదార్ధాలుఅంగన్వాడీ టీచర్స్ స్టాల్ ను పరిశీలన చేశారు .ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కె వరలక్ష్మి . గ్రామ పెద్దలు రామకృష్ణ, రంగారావు . పి రామారావు . వైద్యాధికారులు రఘు వంశీ . భార్గావ్దజ్ . సెక్టార్ సూపర్వైజర్ కే పద్మ. సెక్టార్ సూపర్వైజర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కులు కల్పించి 5వేల కుటుంబాలను ఆదుకోండి...

మాజీ ఎంపీ బెల్లానకు అగ్రహారం రైతుల వినతి

విశాలాంధ్ర-చీపురుపల్లి : వందలాది సంవత్సరాలుగా తాత తండ్రుల దగ్గర నుండి భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న తమకు న్యాయం చేయాలంటూ చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి, అగ్రహారం రైతులు శనివారం నాడు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కలిసి వింత పత్రం అందజేశారు. అగ్రహారం రెవెన్యూ పరిధిలో గల 1190 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సుమారు 375 మంది రైతులు తాతతుల కాలం నుండి సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. సుమారు 5000 కుటుంబాలు ఈ భూమిపై ఆధారం పడి జీవనాల కొనసాగిస్తుండగా ప్రభుత్వం తాజాగా ఇనామ్ దారుల పేర్లను తెరపైకి తీసుకువచ్చి తమకు అన్యాయం చేయుటకు చూస్తుందని వారు వాపోయారు. ఎక్కడా లేని కానరాని కనపడని ఇనామ్ దారుడుకు ప్రభుత్వం భూమిని కేటాయించి తమకు అన్యాయం చేస్తుంది అంటూ వారు వాపోయారు. సదరు భూములపైన తమకు ఎటువంటి పట్టాదారు పాసుపుస్తకాలు గాని, వన్ బీ లు గాని, ఇటువంటి ప్రభుత్వ రాయితీలు కూడా తమకు అందకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నామని బెల్లానకు వివరించారు. తమ అవసరాలకు భూములను అమ్ముకోవడానికి కూడా ఇటువంటి అర్హత లేకపోవడంతో కుటుంబ అవసరాలు సైతం తీరక ఇబ్బందులు పడుతున్నామంటూ వారు బెల్లానకు వివరించారు. తమ కష్టాలను దృష్టిలో పెట్టుకొని సదరు భూములకు హక్కులను కల్పిస్తూ న్యాయం చేయాలంటూ బెల్లాన్ని చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

12.5 ఎంటిఎస్ యూరియా రైతులకు పంపిణీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శనివారం వి.చిన్నయ్యపేట సచివాలయం పరిధిలోని 12.5 ఎంటిఎస్ యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం ను తహసీల్దార్ హేమంత్ కుమార్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ పర్యవేక్షించడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమం ని సజావుగా చేపట్టుటకు గాను ఆర్ ఐ, ముగ్గురు వి ఆర్ ఓ లు, ఇద్దరు వి ఏ ఏ లను నియమించడం జరిగినది అని తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం శనివారం చైర్మన్ గోపాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటరీ పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అందులో జులై 19న ప్రమాణ స్వీకార అనంతరం ఆదివారం సంత కోసం రెండున్నర ఎకరాల చెరుకు కాటా దగ్గర స్థలంలో నిబంధన మేరకు మౌలిక సదుపాయాలతో కోటి 25 లక్ష రూపాయలతో నిర్మించనున్నామన్నారు. అలాగే మూడు గోడౌన్స్ మరమ్మత్తులు పేరా 40 లక్షల రూపాయలు ఖర్చుతో చేపడుతున్నట్లు తెలిపారు. ఫ్లాట్ ఇన్ ఫ్యాక్టరీ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సెక్రటరీ జి చంద్రమౌళి, వైస్ చైర్మన్ కోరాడ కృష్ణ, డైరెక్టర్లు మరియు ఏఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లమ్మ జాతరకు అవసరమైన మౌలిక సదుపాయాలు : మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర -విజయనగరం: త్వరలో జరగనున్న పైడితల్లమ్మ జాతరకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. శనివారం ఆమె అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ముందుగా జీరో అవర్ లో పలువురు సభ్యులు వివిధ సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. అనంతరం అజెండాలో పొందుపరిచిన 9 అంశాలకు సభ ఆమోదం తెలిపింది. తర్వాత అనుబంధ అజెండాలో పొందుపరిచిన 9 అంశాలకు ఒక అంశం మినహా మిగిలిన అంశాలకు, అలాగే టేబుల్ అజెండాగా పొందుపరిచిన ఒక అంశానికి సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం మీడియాతో మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పైడితల్లమ్మ జాతర నేపథ్యంలో ప్రజలకు, భక్తులకు సౌకర్య వంతమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందరి సమన్వ యంతో జాతరను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని డివిజన్లు అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి,కమిషనర్ పల్లి నల్లనయ్య ,ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

విశాలాంధ్ర-లక్కవరపుకోట: లక్కవరపుకోట మండలానికి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యాయని ఈవో అండ్ పి ఆర్ డి కే వి ఎస్ ఎస్ కుమార్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గల 31 గ్రామపంచాయతీలకు పంచాయతీల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వము 2024బి25 ఆర్థిక సంవత్సరమునకు 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వము రూ.8,54,1621/విడుదల చేసిందని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ లకు పంచాయతీ లఅభివృద్ధి కొరకుఅభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.

దళిత మహిళను కులం పేరుతో దూషించిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-బొబ్బిలి: జనసేన పార్టీలో మహిళా కార్యకర్తగా పనిచేస్తున్న పట్టణం ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న దళిత మహిళా బిగులు లక్ష్మీ ను కులం పేరుతో దూషించిన జనసేన పార్టీ మహిళా కార్యకర్త బంటు పల్లి దివ్య గత కొంతకాలంగా కులం పేరుతో బాధిత మహిళ బిగులు లక్ష్మిని అవమానించి మానసిక వేధిస్తుందని స్థానిక డిఎస్పి భవ్య రెడ్డి పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తక్షణమే అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక డిఎస్పి భవ్య రెడ్డి ని డీఎస్పీ కార్యాలయం దళిత మహిళలకు న్యాయం చేయాలని వెళ్ళగా డీఎస్పీ భవ్య రెడ్డి అందుబాటులో లేకపోవడంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట అప్పన్న మాట్లాడుతూ బాధిత దళిత మహిళ తనను కులం పేరుతో దూషించడమే కాక తరచూ మానసికంగా ఇబ్బందులకు. జనసేన పార్టీ కార్యకర్త బంటుపల్లి దివ్య గురిచేస్తుందని 13-09-2025 తేదీన బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని కులం పేరుతో దూషించిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భారత రాజ్యాంగం కల్పించిన దళితుల హక్కులను కాపాడాలని. ఏదైతే దళిత మహిళ అయినటువంటి బిగులు లక్ష్మి పై కులం పేరుతో దూషించిన బీసీ కులానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త బంటుపల్లి దివ్య ను తక్షణమే అరెస్ట్ చేయాలని లేనిపక్షంలో దశలవారిగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దళిత మహిళ నాయకులు కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు రాకోటి నాగమ్మ. వై బాబ్జి. బాధిత మహిళ బిగులు లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామాల్లో పచ్చదనం, పారిశుధ్యం పెంచేందుకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గ్రామాల్లో పచ్చదనం, పారిశుధ్యం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా మండలంలోని ధర్మవరం గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరు విద్యతో పాటు సేవా కార్యక్రమాలని కూడా అలవాటు చేసుకోవాలని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళమవుతామని తెలిపారు...రాష్ట్ర వ్యాప్తంగా గత తెలుగుదేశం పార్టీ హయాంలో చెత్త శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈనెల పర్యావరణ రక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈసారి '%వ%-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి... వారి సేవలను వినియోగించుకోవాలని. రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో రచయిత, సంఘ సంస్కర్త అయిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి కళాశాలకు అతిధులుగా కన్యాశుల్కం నాటకంలోని మహిళా బృందం వారు గురజాడ గారి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగాకన్యాశుల్కం నాటకం మహిళా బృందం సూర్యలక్ష్మి భోగ రాజు, సామవేదుల సత్యలత, ఉదయగిరి నీలిమ,సామవేదుల గీతా రాణి, సిహెచ్ రాజ కుమారి, ముళ్ళపూడి సుభద్ర దేవి,. చీకటి చంద్రిక రాణి, హన్సాజ, నాటకం డైరెక్టర్. ఈపు విజయకుమార్ అతిధులుగా విచ్చేశారు. అతిథులు మాట్లాడుతూ "గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం మహిళా సాధికారత, సామాజిక మార్పు, సమానత్వానికి నాంది పలికింది. కళాశాల వారు ఈ కన్యాశుల్కం నాటకం మహిళా బృందంను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్ మరియు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి సూరపనాయుడు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి దంపతుల ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో వీటి అగ్రహారానికి చెందిన ఇద్దరు వృద్ధ దంపతులు అనారోగ్య సమస్యలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వీటి అగ్రహారానికి చెందిన కానూరి సత్యనారాయణ (62), కానూరి పార్వతి(55) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతోబాధ పడుతున్నారు. దీర్ఘకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న పార్వతి ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఆమె భర్త సత్యనారాయణ కూడా మానసిక సమస్యతో బాధపడుతున్నాడు.ఈ క్రమంలో శుక్రవారం రాత్రి వీరిద్దరూ ఇంటి తలుపులు వేసుకొని పురుగుల మందు తాగి పడుకున్నారు.శనివారం ఉదయం 10 గంటల వరకు తలుపులు తీకి పోవడానికి గమనించిన స్థానికులు అనుమానంతో సమీపంలో జూట్ మిల్లు వద్ద ఉంటున్న కుమారుడికి సమాచారం అందజేశారు. కుమారుడు వచ్చిన తర్వాత స్థానికులు తలుపులు తెరిచి చూడగా వీరిద్దరూ మృతి చెంది ఉన్నారు. దీంతో వారి కుమారుడు విజయనగరం గ్రామీణ పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. గ్రామీణ ఎస్సై అశోక్‌కుమార్ మృతుల కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ..

సింహాచలంపై సనాతన స్ఫూర్తి -పుస్తక ప్రదర్శన ఆకర్షణ

విశాలాంధ్ర-వేపాడ: పారమార్థిక భావజాలాన్ని మేల్కొలిపే సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తరాంధ్ర దైవక్షేత్రంగా వెలసిన విశాఖ జిల్లా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్ర కొండపై రెండు రోజుల పాటు "ట్రూత్ వివేకామృతం" సాధకులు విశిష్టమైన పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ప్రతి గ్రంథం లోతైన ఆత్మవిచారణ, జీవన మార్గదర్శక తత్వాన్ని ప్రతిబింబిస్తూ సందర్శకులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని రేకెత్తించింది. వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి విచ్చేసిన భక్తులు ఈ పుస్తక ప్రదర్శనను వీక్షించి గాఢమైన ఆత్మస్ఫూర్తి, ఆధ్యాత్మిక ఆనందం పొందారు. ఈ పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గంజాయిపై ఉక్కుపాదం

ఎఆర్ పోలీసుల వీడ్కోలు పరేడ్లో విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా ఎస్పీగా 14 నెలలు పని చేసి బదిలీపై గుంటూరు జిల్లాకు వెళ్ళిన వకుల్ జిందల్, ఐపిఎస్ కి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో వీడ్కోలు పరేడ్ ను నిర్వహించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, ఆర్మ్ డ్ రిజర్వు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు పరేడ్ చక్కగా నిర్వహించారన్నారు. జిల్లాలో 14 మాసాలు పని చేసి, గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యిందన్నారు. అందరి సహకారం, సమన్వయంతో జిల్లాను రాష్ట్రంలో అన్ని విభాగాల్లోను జిల్లాను అగ్రగామిగా నిలిపామన్నారు. గంజాయి మూలాలను సమూలంగా నాశనం చేసామని, గంజాయి అక్రమ రవాణకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి, వారి ఆస్తులను కూడా అటాచ్ చేసామన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వలనే ఇది సాధ్యమైం దన్నారు. జిల్లాలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు, సిబ్బంది చాలా సమర్ధవంతంగా, అంకిత భావంతో పని చేసారన్నారు. ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు కూడా తమవంతు బాధ్యతలను, విఐపి డ్యూటీలు, ఆర్.ఓ.వి.చెకింగు, ఎ.ఎస్.చెక్, పి.ఎస్.ఓ. డ్యూటీలు, గార్డ్ డ్యూటీలు సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. కారణాలు లేకుండా అర్ధ రాత్రి సమయాల్లో సంచరించే వారిని కంట్రోల్ చేయడం, మహిళలు, బాలల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ప్రజల మన్ననలు పొందామన్నారు. బాలలపై జరిగేఅఘాయిత్యాలకు పాల్పడిన వారిపై నమోదైన కేసుల్లో నిందితులకు ఆరు మాసాల్లోనే శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సైబరు నేరాల్లో నిందితులను అరెస్టు చేసి, నగదు రికవరీ చేసి, బాధితులకు అందించామన్నారు. సిసి కెమెరాలను జిల్లా వ్యాప్తంగా పెట్టించి, నేరాలు జరగకుండా నియంత్రించడంతోపాటు, పలు నేరాలను చేధించామన్నారు. జిల్లా ప్రజలు చాలా మంచివారని, ప్రశాంతమైనదిగా ఉంటుందని, ఇక్కడ వాతావరణం వేరే జిల్లాల్లో ఎక్కడా ఉండదన్నారు. జిల్లాలో పని చేయడం తనకు ఒక మధుర స్మృతిగా నిలుస్తుందని, జిల్లాను, ప్రజలను, అధికారులను, సిబ్బందిని విడిచి వెళ్ళడం తనకు చాలా బాధగా ఉందన్నారు. తనకు అందించిన సహకారాన్నే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీగార్కి అందించాలని ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.అనంతరం, ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ని సాలువతో సత్కరించి, జ్ఞాపికను సాయుధ పోలీసు అధికారులు బహూకరించారు. ఎస్పీ వకుల్ జిందల్ ను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఎక్కించి, అధికారులు, సిబ్బంది తమ స్వహస్తాలతో వాహనాన్ని లాగి, పూలను జల్లి, ఘనంగా 'ఆత్మీయ వీడ్కోలు' పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి. సౌమ్యలత, జి. నాగేశ్వరరావు, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎం.వీరకుమార్, పలువురు రిజర్వు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఆర్ఎస్ఐలు, ఆర్మ్డ్ రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాజాంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర'

విశాలాంధ్ర - రాజాం : రాజాం ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జైభీమ్ శనివారం పొగిరి జెడ్పి హైస్కూల్‌లో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్రయే స్వర్ణ ఆంధ్ర" అన్న నినాదాన్ని విద్యార్థులకు ఉద్బోధించారు. నాటి మొక్కలను పిల్లలు జాగ్రత్తగా పెంచి, భవిష్యత్తులో వాటి ఫలాలను అనుభవించే స్థితికి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పుగా మారే అసాంఘిక శక్తులు, చీడపురుగుల్లాంటి మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి వాటికి దూరంగా ఉండా లని విజ్ఞప్తి చేశారు. "మత్తుకు బానిసైతే జీవితం చిత్తు అవుతుంది, లక్ష్యాలు సాధించ లేక జీవితం నాశనం అవుతుంది. కాబట్టి యువత చదువుపై దృష్టి పెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే సబ్ ఇన్స్పెక్టర్లు మాన్యాలు, మహేష్, సిబ్బంది ఆనంద్, మూర్తి, గీతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన హాకథాన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సీతం ఇంజనీరింగ్ కాలేజీ లో సెప్టెంబర్ 16 నుండి 20, వరకు హాకథాన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు సృజనాత్మకత, ఆవిష్కరణ, సమస్య పరిష్కరణ నైపుణ్యాలను ప్రదర్శించే వేదికగా నిలిచింది. మొత్తం 30 విద్యార్థి బృందాలు పాల్గొని, రాబోయే స్మార్ట్ ఇండియా హాకథాన్ కు అనుగుణంగా 30 వినూత్న పరిష్కారాలను సమర్పించాయి. ఈ హాకథాన్ విద్యార్థుల ప్రతిభ, జట్టు భావన, వాస్తవ సమస్యలను పరిష్కరించే తపనను ప్రతిబింబించింది. శ్రీ సుధ, అసిస్టెంట్ మేనేజర్, నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖపట్నం, బాహ్య వనరుల నిపుణురాలిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఆవిష్కరణ మరియు వ్యాపారారంభంపై విలువైన సూచనలు చేసి, ప్రాజెక్టులను వంటి వేదికలకు సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశనం చేశారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, మెంటర్లు, పరిశ్రమ నిపుణులు విద్యార్థుల ఆలోచనలు సమాజం మరియు పరిశ్రమ సమస్యలను పరిష్కరించే విధంగా ఉపయోగకరమని ప్రశంసించారు. డా. మజ్జి శశీభూషణ్ రావు, సీతం ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్, హాకథాన్ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో ఆవిష్కరణ, వ్యాపారారంభ నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకమైనవి అని ఆయన ప్రత్యేకంగా తెలిపారు.సీతం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ద్వివేది రామమూర్తి, విద్యార్థులను ఉద్దేశించి "హాకథాన్‌లు కేవలం పోటీలు కాదు, ఇవి వాస్తవ సమస్యలకు వినూత్న పరిష్కారాలను కనుగొనే అవకాశం. మీరు సమర్పించిన ఆలోచనలు రేపటి సమాజానికి మార్గదర్శకాలు కావచ్చు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో వ్యాపార ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. అని తెలిపారు. వారు %ూ×ు% 2025 వంటి జాతీయ వేదికలలో విజయం సాధించడానికి విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఫ్యాకల్టీ, మెంటర్లు మరియు విద్యార్థులు ప్రిన్సిపాల్ సూచనలను ఆసక్తిగా స్వీకరించారు. ,సీతం డీన్ డా. ప్రసూన, హాకథాన్ గురించి మాట్లాడుతూ, "హాకథాన్‌లు సాంకేతికత, పరిశోధన మరియు ఆవిష్కరణలను సమన్వయం చేసే ప్రత్యేక అవకాశాలు. విద్యార్థుల ఆలోచనలను ప్రాక్టికల్ సొల్యూషన్లుగా మార్చే చాన్స్ ఇక్కడ లభిస్తుంది. ప్రాజెక్టులు తరగతి గదుల్లోనే పరిమితం కాకుండా పరిశ్రమలు మరియు సమాజానికి ఉపయోగపడేలా అభివృద్ధి చేయబడాలి. ప్రతి ఆలోచనలో స్టార్టప్ స్థాయికి చేరుకునే సామర్థ్యం ఉంటుంది."విద్యార్థుల పరిశోధనలో ముందడుగు వేయాలని, జట్టు భావనతో పని చేయాలని, సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలను అందించాలని ప్రోత్సహించారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - దెంకాడ : మండల కేంద్రంలోని పినతాడివాడ గ్రామంలో శనివారం శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణ దెంకాడ ఎస్సై సన్యాసి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో ఒక చెట్టును నాటాలని కోరారు. సేవా సమితి సభ్యులు పినతాడివాడ గ్రామంలో పలు మొక్కలు నాటారు అలాగే దెంకాడ పోలీస్ స్టేషన్‌లో సీఐ మరియు ఎస్ఐ మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వస్తినారి స్వశక్తి పరివార్ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకో వాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు కోరారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారం ఎంపీపీ స్కూల్ ప్రాంగణంలో కర్లాం ప్రైమరీ హెల్త్ సెంటర్, ఐసిడిఎస్ సంయు క్తంగా ఏర్పాటుచేసిన స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం లో చీపురుపల్లి జడ్పిటిసి ప్రతినిధి వలి రెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొని మెడికల్ క్యాంపు కార్యక్రమంలో స్టాళ్లను సందర్శించి అక్కడికి వచ్చిన మహిళలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది అందరూ దీన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. అదే విధముగా కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు తనిఖీలు, బీపీ,షుగర్ ఉన్న వారికి కూడా తనిఖీలు క్యాన్సర్ స్క్రీనింగ్లు చేసి వారికి మొత్తానికి మందులు ఉచితం గా పంపిణీ చేయడం జరుగుతుంది అని వివరించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరు అయ్యి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం కార్యక్రమం ద్వారా పంపిణీ చేసిన ఉచిత మందులను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, వార్డ్ మెంబర్స్ రౌతు పైడిరాజు, గవిడి కల్కి జీవన్, దబ్బాడ ఆనంద్, ఐసిడిఎస్ పిఓ, సూపర్వైజర్‌లు సిబ్బంది, కర్లాం పి.హెచ్.సి. డాక్టర్స్ వైద్య బృందం, సిబ్బంది ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రామాయణ శంఖారావం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంశ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీ రామాయణ శంఖారావం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జాతీయస్థాయి లీగల్ కాంక్లేవ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాన్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన జస్టిస్ టి మాధవి దేవి, జస్టిస్ నూరేపల్లి నందా, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి సూర్య ప్రకాష్ తదితరులు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత జడ్జి డాక్టర్ జి యతిరాజులు ,సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పి.శ్రీధర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులకు చెందిన న్యాయవాది సి.వి.ఎల్ నరసింహారావు, తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఎం వెంకటేశ్వరి, సుప్రీం కోర్టు న్యాయవాది నిహారిక రెడ్డి,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత జడ్జి యు. దుర్గాప్రసాదరావు , తెలంగాణ హైకోర్టు న్యాయవాది శ్రీధర్, సైబర్ లా స్పెషలిస్ట్ డాక్టర్ సాయి సుశాంత్ సముద్రాల , తెలంగాణ హైకోర్టు న్యాయవాది టీఎస్ శుభ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ముందుగా వేద పాఠశాల విద్యార్థులు వేద పఠనం చేశారు.రామాయణంలోని నైతిక విలువలు, న్యాయం, సమానత్వం, మానవ గౌరవం రాజ్యాంగ నైతికత వంటి భారత రాజ్యాంగ మూల సూత్రాలతో ఎలా కలుస్తాయో ఈ సదస్సులో చర్చించారు. రామాయణ నైతిక బోధనలు, రాజ్యాంగ సూత్రాల మధ్య సమాంతరాలను పరిశీలించటం, రామాయణ దృక్పథం, రామాయణం కథనాలు న్యాయవిద్య ,ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, శాసన నైతికతలను ఎలా సమృద్ధి పరుస్తాయో చర్చించారు .ఈ సమావేశంలో ఎన్‌సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారాయణం నాగేశ్వరరావు, ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్, వాల్మీకి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ హెచ్ లజపతిరాయ్, కోఆర్డినేటర్ నారాయణం గౌరీ నిత్య, తవాస్మి అకాడమీ శ్రీరామ చక్రధర్, డైరెక్టర్లు శారదా దీప్తి, జాహ్నవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పార్లమెంట్ సభ్యులు, మంత్రివర్యులు, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, ఎంఎస్ఎంఈ సెర్ప్ శాఖ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్‌రావు, విజయనగరం శాసన సభ్యులు అతిధి విజయలక్ష్మి గజపతిరాజు శనివారం కలెక్టరేట్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రామసుందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజాసేవల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చలు జరిపారు. నూతన కలెక్టర్ విజయనగరం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అన్ని వర్గాల సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

గురజాడ నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో స్థానిక శ్రీ వెంకటే శ్వర జూనియర్ కళాశాలలో శనివారం సమావేశ మందిరంలో గురజాడ వెంకట అప్పారావు జన్మదిన వేడుకలు సందర్భంగా (1862 సెప్టెంబర్ 21) ఆయన సమాజానికి చేసిన సేవలు గూర్చి, బాల్య వివాహలను అరికట్టాం, కన్యాశుల్కంవంటి సాంఘీక దురాచారాలను రూపి మాపిన వ్యక్తిగా, వ్యవహారిక భాషకు కృషి చేసిన వ్యక్తిగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. తిరుపతి రావు, ఎన్ఎస్‌ఎస్ పీఓ తెంటు రామారావు మాటలు ఆడుతూ "దేశమంటే మట్టికాదోయి, దేశం అంటే మనుసులోయ్, వట్టి మాటలు గట్టి పెట్టావోయి, గట్టి మాటలు తలపెట్టావోయ్ "అనే గేయ రచనలు చేసారని, వ్యవహారిక భాషకు విశేష కృషి చేసారని, కుల మత వర్గ విబేధాలు రూపిమాపి నందుకు కృషి చేసారని తెలియజేశారు. ఈ సమావేశ కార్యక్రమానికి టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రద్దీగా ఉచిత బస్ సర్వీసులు

విశాలాంధ్ర - రామభద్రపురం : కూటమి ప్రభుత్వం మహిళా శ్రీ శక్తి పథకం పేరుతో ఉచిత బస్సులు ప్రకటించడంతో మహిళలు ప్రయాణాలు ఎక్కువగా చేస్తున్నారు. పల్లె వెలుగు అల్ట్రా వెలుగు ఎక్స్ప్రెస్ బస్సులు అర కొర గా తిరుగుతుండడంతో బస్సులన్ని రద్దీగా దర్శనమిస్తున్నాయి. కొన్ని సందర్భాలలో బస్ స్టాప్ ల వద్ద మహిళలను చూసి డ్రైవర్లు బస్సులు ఆపకుండా స్పీడ్ గా వెళ్ళిపోతున్నారు. మహిళలు చేసిది ఏ మి లేక ఆటో లను ఆశ్రయించవలసి వస్తుంది. ప్రస్తుతమున్న బస్సులు చాలక పోవడంతో మరికొన్ని కొత్త బస్సులు వేయాలని మహిళలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేదంటే గంటల తరబడి ఉచిత బస్సుల కొరకు నిలబడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము స్పందించి తక్షణమే మహిళల యొక్క సమస్యను అర్థం చేసుకొని కొత్త బస్సులను వేయాలని పలువురు మహిళలు కోరుచున్నారు.

గో మాంసం అమ్మకదారులపై కేసులు పెట్టాలి

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలంలో ఎస్‌సి వీధుల్లో గోమాంసం అమ్మకాలు జరుపుతున్న కసాయి వారి పై కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కేదారి శెట్టి సత్యనారాయణ అన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు గంట్యాడ తహసీల్దార్ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల అన్ని ఎస్‌సి, ఎస్‌టి వీధుల్లో మోటార్ సైకిల్ పై గో మాంసం తెచ్చి కేజీ, అరకేజి చొప్పున ప్లాస్టిక్ సంచుల్లో విక్రయిస్తున్నారని. అలాగే పార్వతీపురం, పెద్దమానవపురం సంతల నుండి లారీలు లో పశువులను కుక్కి హింసాత్మక%శీ%గ రామవరం హైవే మీద గా అక్రమ రవాణా చేస్తున్న ఎటువంటి కేసులు నమోదు కావడం లేదు అన్నారు. వీటిని అరికట్టడానికి వెంటనే జీ వో నెంబర్. 44 ను అనుసరించి మండల జంతు సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలి అని తహసీల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జంతు సంక్షేమ కమిటీ నాయకులు సాహిని రేణుక, సారిక సత్యవతి, కోరాడ నారాయణరావు పాల్గొన్నారు.

ఆడ బిడ్డల ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో జి. మర్రివలస గ్రామంలో డాక్టర్ అజిత్ బాబు ఆధ్వర్యంలో శనివారం అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ నిర్వహించారు. రక్త పోటు, మధుమోహం, నోటి కాన్సర్, రొమ్ము క్యాన్సర్ , గర్భాశయ కాన్సర్, పోషణ అభియాన్, ఈట్ రైట్ (సరైన ఆహారం తీసుకోవడం) తల్లీబిడ్డల సేవలు వయో వృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు మొదలగు వాటిపై స్క్రీనింగ్ నిర్వహించరు. 96 మంది కి వైద్య పరీక్షలు చేశారు. (ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలు - 6 మంది, వ్యాధి నిరోధక టీకాలు- 5. గురు, బీపీ - 37, డయాబెటిస్ -27. కౌమార బాలికలు -11 మందికి, చిన్న రుగ్మతలు - 17మందికి) చికిత్స చేయడమైనది. కార్యక్రమంలో సిహెచ్ఓ రామారావు స్థానిక సర్పంచ్ అట్టాడ దేవా, తెలుగుదేశం నాయకులు చల్లా చినప్పల నాయుడు, చల్లా శ్రీరామ్ ఎంఎల్ హెచ్‌పి కె.సంధ్య, సూపర్ వైజర్స్, ఏఎన్ఎం ఎస్లు సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాల ప్రదర్శన

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో జి.మర్రివలసలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను వాడాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షరాలు శ్రీదేవి అంగన్వాడీ సిబ్బంది అన్నారు. ఈ ఎగ్జిబిషన్లో రాగులు నువ్వులు ఆకుకూరలు తదితర పోషకాలు గల పదార్థాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ పదార్థాల్లో ఉన్న పోషకాలను తల్లులుకు గర్భిణీలకు వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో వృక్షారోపణ

విశాలాంధ్ర - భోగాపురం : స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ రవికుమార్,పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. సిఐ రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో పచ్చదనం పెంపొందించడమే కాకుండా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించాలన్న లక్ష్యంతో అందరం విరివిగా చెట్లు నాటి పరిరక్షించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి. విద్యార్థులు చిన్న వయసులోనే పచ్చదనం ప్రాముఖ్యతను తెలుసుకోవడం అవసరం" అని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రామారావు, ప్రతాప్, కానిస్టేబుల్ మహేశ్వరరావు, సూర్యనారాయణ, శిరీష పాల్గొన్నారు.

జలమూల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జీవనరాణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వర్షాకాలం నేపథ్యంలో కలరా వంటి జలమూల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. జీవన రాణి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విరేచనాలు, వాంతులు, శరీర నిస్సత్తువ, డీహైడ్రేషన్ లాంటి కలరా లక్షణాలు గమనించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. వ్యాధి వ్యాప్తి ప్రధాన కారణాలైన కలుషిత నీరు, కలుషిత ఆహారం నివారించాలన్నారు. అందుకు తప్పనిసరిగా మరిగించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు తాగాలని, తినే ముందు, మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులు కడుక్కోవాలని, శుభ్రమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని ఆమె సూచించారు.పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ప్రజా కార్యాలయాలు శుభ్రత పాటించాలని, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు శుద్ధి నీటిని మాత్రమే సరఫరా చేయాలని ప్రజలు ఎటువంటి లక్షణాలు గమనించినా ఆలస్యం చేయకుండా వైద్య సేవలు పొందాలని, స్వయంగా మందులు వాడకూడదని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి విజ్ఞప్తి చేశారు.

సాయి గౌతమి స్కూల్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - గజపతినగరం : మండలం లోని మధుపాడ గ్రామం వద్ద ఉన్న సాయి గౌతమి పాఠశాల విద్యార్థులు ఇటీవల హైదరా బాద్ లో జరిగిన జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ పోటీలలో కౌశిక్ బంగారు పతకం, ఆకాష్ కాంస్య పథకం సాధించారని కళాశాల ప్రిన్సి పల్ ఎస్ఎస్ నాయుడు విలేకరులకు తెలిపారు. విద్యార్థులు విజయం పట్ల నాయుడుతో పాటు పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు.

ఊటపల్లిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ - మెరకముడిదాం : మండలంలో ఊటపల్లిలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్, తహసిల్దార్ సులోచన రాణి పాల్గొన్నారు. స్థానిక వాతావరణ చర్యలు మరియు పచ్చదనం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ మాట్లాడుతూ పరిశుభ్రత, పర్యావరణ స్థిరత్వం, పౌరుల భాగస్వామ్యం యొక్క విలువలను ప్రోత్సహించడానికి ప్రతి నెల మూడవ శనివారం మండలంలోని అన్ని పంచాయతీలలో "స్వచ్ఛాంధ్ర దినోత్సవం" నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మానవాళి మనుగడుకు అవసరమైన ఆక్సిజన్ సమాకూర్చుకోవడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రభుత్వ సంస్థలు, రోడ్ మీడియన్లు, పార్కులు మరియు బహిరంగ ప్రదేశాలలో మొక్కల పెంపకం చేపట్టాలని తెలిపారు. గృహాలు, సంస్థల కోసం గ్రామీణ తోటపని మరియు వంటగది లేదా టెర్రస్ తోటలను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు అంతర పంటల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సులోచనరాణి, పంచాయతీ విస్తరణాధికారి చందక శ్రీరాములు నాయుడు, మండల విద్యాశాఖధికారి చంద్రశేఖర్, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జెఈ నరేంద్ర కుమార్, హౌసింగ్ ఏఈ మురళి, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బుధరాయవలస పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు

విశాలాంధ్ర - మెరకముడిదాం : విజయనగరం జిల్లా ఐపీఎస్ అధికారి ఆదేశాల మేరకు బుధరాయవలస పోలీస్ స్టేషన్‌ను డి.ఎస్.పి రాఘవులు, శనివారం ఎన్యువల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా డి.ఎస్.పి ముందుగా స్టేషన్ సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి. వారి విధి నిర్వహణ ప్రజలతో వ్యవహరించే తీరును సమీక్షించారు. పోలీస్ సిబ్బంది తమ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సూచనలు అందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి "శుభ్రత -భద్రత" చర్యలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులు, కేసు డైరీ (సి.డి.) ఫైళ్లు మరియు పెండింగ్ కేసులు పురోగతిని పరిశీలించారు. కేసులు దర్యాప్తు వేగవంతంగా చేయాలని పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సిబ్బందికు ఆదేశాలు జారీ చేశారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని ప్రతి కేసు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. నేర నియంత్రణంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెట్టాలని ఆయన ఆదేశించారు. పోలీస్ పట్టుదల క్రమశిక్షణ పారదర్శకత అనే మూలాల విలువలతో ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శంకర్రావు, ఎస్సై లోకేష్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండల సర్వసభ్య సమావేశం ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల అధ్యక్షులు తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖ అధికారులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు

విశాలాంధ్ర - దెంకాడ : పౌష్టి కాహార మహోత్స వాల్లో భాగంగా దెంకాడ సెక్టార్ పరిధిలోని జొన్నాడ సచివాలయంలో శనివారం సూపర్వైజర్ సుభాషిని ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలింతలకు గర్భిణీలలో రక్తహీనత నివారణ మాతా శిశు మరణాలు తగ్గించడ పౌష్టికాహారం పై పూర్తి స్థాయిలో అవగాహన అంగన్వాడి కార్యకర్తలకు హెల్పర్లకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

ఎస్.కోటలో నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు ఫోలియో జడ్జి చీమలపాటి రవిని మర్యాదపూర్వకంగా విజయనగరం జిల్లా కోర్టు ప్రాంగణంలో శృంగవరపుకోట కోర్టు న్యాయవాదులు శనివారం కలిసి ఎస్.కోటలో నూతన కోర్టు భవన నిర్మాణానికి త్వరితగతిన నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న కోర్టు వలన న్యాయవాదులు, కక్షిదారులు పడుతున్న ఇబ్బందులను హైకోర్టు న్యాయమూర్తి రవి దృష్టికి న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కార్యదర్శి బీవీఎస్ రామారావు, ట్రెజరర్ బి.త్రిమూర్తులు, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎన్.శర్మ, సంయుక్త కార్యదర్శి బడబళ్ల రామకృష్ణ తీసుకెళ్లారు. న్యాయవాదులను ఉద్దేశించి గౌరవ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి శిథిలావస్థలో ఉన్న కోర్టు భవనాల స్థానంలో నూతన భవనాలకు నిధులు మంజూరు విషయంపై నివేదించానని స్పష్టం చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కోర్టుల వలన న్యాయవాదులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను సకాలంలో పరిష్కరించాలనే విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి తమతో చర్చించారనే విషయాన్ని హైకోర్టు న్యాయమూర్తి రవి స్పష్టం చేశారు. కోర్టుల నిర్మాణానికి ఆర్ అండ్ బి ఇంజినీర్లు ప్రతిపాదించిన నిధులు ఒకింత ఎక్కువగా ఉన్నాయనే విషయం కూడా తమ దృష్టిలో ఉందని, మరోసారి సరిచేసిన అంచనా నివేదికను ప్రధాన న్యాయమూర్తి ద్వారా ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని, ఎట్టి పరిస్థితుల్లోను ఎస్.కోట కోర్టుకి శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేయించేందుకు శాయశక్తులా పాటుపడతాననడంలో సందేహం అక్కర్లేదని జస్టిస్ చీమలపాటి రవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి రవి వెంట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బబిత, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి ఉన్నారు.

మానసాదేవి ఆలయంలో హై కోర్ట్ న్యాయమూర్తి రవికుమార్ పూజలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి మండలం రామలింగాపురంలో స్వయంభువుగా వెలసిన మనసాదేవిని రాష్ట్ర హై కోర్ట్ న్యాయమూర్తి చీమలపాటి రవికుమార్ శనివారం నాడు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి సంప్రదాయం ప్రకారం అర్చకులు, ధర్మకర్తలు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను న్యాయమూర్తి రవి కుమార్ కు అర్చకులు అందజేశారు. అంతక ముందు చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారిని రవికుమార్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, జిల్లా జడ్జ్ ఏం. బబితా, చీపురుపల్లి ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జ్ బుజ్జి, విజయనగరం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెల్లాన రవి, విజన్ విజయనగరం ప్రభుత్వ న్యాయవాది గేదెల సత్యం ఇతర న్యాయమూర్తులు, పుర్రేయవలస , రావివలస సర్పంచులు సారిక మోహన్, పనస జానికి మణికంఠ, బెల్లాన త్రినాథ, ఆలయ ధర్మకర్తలు పిన్నింటి రమణ దంపతులు, పలువురు న్యాయవాదులు కోలగట్ల తమన్న శెట్టి, కలి శెట్టి రవిబాబు, ఐ సురేష్ ఆర్ నాగభూషణరావు, సిహెచ్ వేణుగోపాలరావు, మండల సూర్యనారాయణ, లంక నాగరాజు, మెహర్ ప్రసాద్, టీ వీపీ శ్రీదేవి కే జగదీష్, రఘుపతి నాయుడు, మజ్జి నరసింగరావు సింహాచలం తవిటి నాయుడు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - లక్కవరపుకోట : మండలంలోని జమ్మాదవిపేట గ్రామానికి చెందిన కొట్యాడ కుమార్ అనారోగ్య కారణంతో గత కొద్ది కాలంగా బాధ పడుతూ ఆరోగ్యం మెరుగు కోసం శనివారం మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతులు మీదుగా రూ.38,147/ముఖ్యమంత్రి సహాయ నిధ చెక్కును బాధితునికి అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నానంటూ అనారోగ్య కారణంతో బాధపడుతున్న బాధితులకు ఒక వరంగా సహాయం చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్, మాజీ ఎంపీపీ కేవీ రమణమూర్తి , ప్రధాన కార్యదర్శి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ ఉపసంహరణ- ప్రజలకు ఉపశమనం

విశాలాంధ్ర-రాజాం : స్థానిక వెంకట దుర్గా కళ్యాణ మండపంలో జరిగిన ఎల్ఐసి వర్కింగ్ ఉమెన్స్ కోపరేటివ్ కమిటీ 27 మహాసభలు సందర్భంగా సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం.కామేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ (ఎస్సిజెడ్ఐఈఎఫ్) మాట్లాడుతూ భారతదేశ బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) దీర్ఘకాల పోరాటం ఫలించి, ఆరోగ్య మరియు జీవిత బీమా ప్రీమియంలపై 18% జీఎస్టీని రద్దు చేస్తూ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. 56వ సమావేశంలో తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం 2025 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. 2004లోనే బీమా పాలసీ హెూల్డర్ల తరఫున 30 లక్షల సంతకాలతో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2017లో మరోసారి 45 లక్షల సంతకాలు సమర్పించారు. 2019లో నీతి ఆయోగ్ సభ్యులతో పాటు ప్రధాన పార్టీలకు లేఖలు రాయగా, 2024 ఎన్నికల సందర్భంగా వందలాది అభ్యర్థులను కలసి జీఎస్టీ రద్దు అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చాలని ఒత్తిడి తెచ్చారు. ఈ క్రమంలో విశాఖపట్నం డివిజన్ ఐసిఈయు నాయకత్వంలో ఉత్తరాంధ్ర ఎంపీలకు మెమోరాండం అందజేయగా, శ్రీకాకుళం, ఆరకు, విజయనగరం, ఆనకాపల్లి, విశాఖ ఎంపీలు స్పందించి పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఆరోగ్య సేవలపై పన్నులు విధించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలకు ఇది ఉపశమనం అయినప్పటికీ, బీమా రంగంలో ప్రైవేటీకరణ, ఎఫ్డిఐ పెంపు, ఎల్ఐసి షేర్ల అమ్మకాలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సిజెడ్ఐఈఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు . గీత, ఉపాధ్యక్షులు . ఎం. కామేశ్వరి, మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యురాలు .సూర్యప్రభ, ఐసిఈయు ప్రధాన కార్యదర్శి . జి. వరప్రసాద్‌తో పాటు రాజాం బేస్ యూనిట్ నాయకులు పాల్గొన్నారు.

జెఎన్టియు జీవి ఇంజనీరింగ్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జేఎన్టీయూ జీవీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా మూడవ శనివారము జరిగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నగరంలోని జెఎన్టియు జీవి ఇంజనీరింగ్ కళాశాలలో మూడో శనివారం కార్యక్రమంలో భాగంగా 'గ్రీన్ ఏపీ' అనే కార్యక్రమము ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహకారంతో కాలేజీ విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెఎన్టియు జీవి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మణికుమార్ మాట్లాడుతూ మనము కాలేజీని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రకరకాల మొక్కలతో ఆహ్లాద ఫలితంగా ఉండేటట్లుగా చూసుకోవాలని చెప్పారు. ఇందుకు ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటడం పై శ్రద్ధ చూపించాలని ముఖ్యంగా ఔషధ మొక్కలను మన ఇంటిలో, కాలేజీ క్యాంపస్ లో నాటాలని ప్రతి ఒక్కరికి సూచించారు. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి వివిధ రకాలైన ఔషధ పూల ,పళ్ళు, కలిపి మొత్తము 50 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జె నాగరాజు , హెచ్ అండ్ ఎస్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం సౌభాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ భవన్ కార్యాలయంలో జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక విద్యుత్ భవన్ కార్యాలయం రిలే నిరాహార దీక్షనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ పవర్ జేఏసీ జిల్లా చైర్మన్ సురగాల లక్ష్మణ్, కన్వీనర్ బందారు రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగాలకు ఇవ్వవలసిన 4 డి ఏ భాకాయిలు వెంటనే విడుదల చేయాలనిఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ అమలు చేసి అందరికి పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరేషన్ , ఎనర్జీ అసిస్టెంట్ల రెగ్యులరేషన్ & ప్రమోషన్, ఉద్యోగాలు కి పూర్తి వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు.ట్రాన్స్ కో నిర్వహిస్తున్న సబ్ స్టేషన్ లను ప్రైవేట్ వారికి అప్పగించరాదని ఈ సందర్భంగా అధిక సంఖ్యలో నినాదాలు చేసి విద్యుత్ శాఖను , రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కో. చైర్మన్ పప్పల అప్పలస్వామి నాయుడు, వైస్ చైర్మన్ మందపల్లి నిర్మలా మూర్తి, రుంకాన అప్పల నాయుడు, పూసపాటి సీతారామరాజు, సీపాన నరసింగ రావు, కె వి వి కె నాగరాజు , గేదెల దేముడు , గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర



విశాలాంధ్ర-రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచనల మేరకు రాజాం మార్కెట్ యార్డులో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఏ ఎం సీ చైర్మన్ గురవాణ పార్వతి, విజయనగరం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు గురవాణ నారాయణ రావు , బీజేపీ నేత కోటగిరి నారాయణ రావు , తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు,ఎంపీడీఓ,వ్యవసాయ అధికారులు,మార్కెట్ యార్డు ప్రాంగణం శుభ్రం చేసి,మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణం ను కాపాడాలన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలలో విజయనగరం విద్యార్థుల విజయకేతనం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ -2025 ఛాంపియన్షిప్ లో విజయనగరం జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. తాడేపల్లి గూడెం, ప్రత్తిపాడులో జరిగిన ఈ పోటీలలో విజయనగరం జిల్లా నుండి 13 మంది పాల్గొన్నారు.వీరిలో 2 బంగారు పతకాలు గౌరీ నాయుడు, పైడి రాజు, 2 సిల్వర్ పతకాలు గౌరీ నాయుడు, జి.కిషోర్ కుమార్. 3 కాంస్య పతకాలను పైడి రాజు , బార్నాల పావని, తుపాకుల రీతూ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ మజ్జి శశిభూషణ రావు విజేతలను అభినందించారు . రాష్ట్ర స్థాయిలో బంగారం పతకం గెలుపొందిన క్రీడాకారులు సెప్టెంబర్లో విజయవాడ లో జరగబోయే 6వ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని జిల్లా జనరల్ సెక్రెటరీ వర్ధమాని నరసింహమూర్తి తెలియజేశారు.

స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన

విశాలాంధ్ర-గంట్యాద : స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశం ప్రతి సభ్యురాలు యొక్క సంఘ యొక్క లావాదేవీల పై ప్రతి ఒక్క సభ్యురాలికి అవగాహన ఉండేలా చేయడం మరియు వారి యొక్క పొదుపు అప్పులు లెక్కలపై పారదర్శకత్వం ఉండేటట్లు చేయడం సంఘం యొక్క పొదుపు ఖాతాలు యొక్క ఆర్థిక లావాదేవీలు నెలవారి సరిగా ఉన్నాయా లేదా అనేది చూసుకోవటానికి అవగాహన కల్పించడం సంఘంలో సభ్యులకి డిజిటల్ లెటర్ సి పై అవగాహన ఉండేటట్లు చెయ్యడం. ఈ మీటింగ్ కి సంఘాల లీడర్స్ మరియు మురపాక గౌరవ. సర్పంచ్ ఈదుబిల్లి రమేష్ గారు మరియు ఏటీఎం కే సులోచన దేవి పెదవేమలి బ్యాంకు మేనేజర్ , గ్రామ సంఘం లీడర్లు సీసీలు కే అప్పారావు ముత్యాలు నాయుడు హాజరు కావడం జరిగింది.

భోగాపురం విమానాశ్రయంలో బార్ ఏర్పాటు పరిశీలన

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో బార్ ఏర్పాటు కోసం విమాన సంస్థ ప్రతినిధులు సమర్పించిన అభ్యర్థనపై జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రయంలో బార్ ఏర్పాటుకు సంబంధించిన చట్టబద్ధ నిబంధనలు ఇంకా రాలేదని తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు వచ్చిన తరువాత బార్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి సిఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుర్ల : గరికవలస గ్రామంలో రసాయన ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బెల్లాన సన్యాసమ్మ. అధ్యక్షతన ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ ఎవల్యేటర్ .%ూ%. కూర్మా రావు మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పంటలకు రసాయనిక ఎరువులు పురుగుమందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తెలిపారు., సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రైతులు తాము పండించే పంటలపై అధిక మోతాదులో పురుగుమందులు వాడరాదని అలా వాడడం వలన పంట ఉత్పత్తులలో పురుగుమందుల అవశేషాల కారణంగా మనుషుల ఆరోగ్యముపై తీవ్ర ప్రభావము చూపిస్తుందని,న్నారు. పురుగు మందుల వాడకాలను తగ్గించి పండించిన పంట ఉత్పత్తులకు అధిక ధర లభించేటట్లు ఎఫ్పిఓ ల ద్వారా రైతులు అమ్ముకొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కృష్ణ వ్యవసాయ విస్తరణాధికారి ఎం. నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు యామిని ,ఎఫ్పిఓ తరఫున సంస్థ ప్రతినిధి అజయ్ వర్మ మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న వరి పొలమును సందర్శించారు.

2002 ఓటర్లు జాబితాతో 2025 ఓటర్ల జాబితా సరి చూడండి

డివిజనల్ ఎన్నికల అధికారి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2002 ఎన్నికల జాబితా తో 2025 ఎన్నికల జాబితా ను ఎన్నికల విభాగం కంప్యూటర్ ఆపరేటర్లు సరి చూసి ఓటరు జాబితాలను నమోదు తయారు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డివిజనల్ ఎన్నికల అధికారి రామ్మోహన్ రావు ఆదేశించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు హక్కు కలిగి ఉండాలని , రెండు చోట్ల ఓటు హక్కు ఉండరాదని అటువంటి ఓటరు నమోదు అయి ఉంటే అటువంటి వాటిని తొలగించాలని అన్నారు.శనివారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ ఈ సమావేశంలో తహశీల్దార్ ఎం శ్రీను,ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ గౌరీ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో రైతులకు యూరియా పంపిణీ

పాల్గొన్న ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు, బల్లంకి, జగ్గయ్యపేట, గుడివాడ, గ్రామాలలో వ్యవసాయ రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి ఎం.స్వాతి అన్నారు.శనివారం మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ చేతుల మీదగా వావిలపాడు రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు 266 యూరియా బస్తాలు పంపిణీ చేశారు.అలాగే బల్లంకి, జగ్గయ్యపేట గుడివాడ గ్రామాల్లో రైతులకు 300లకు పైగా యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు గుంటపల్లి దేముడు నాయుడు, బాదిరెడ్డి శంకర్రావు, బీల సతీష్, వీఆర్వోలు అప్పారావు, శ్రీనివాస్, తాతారావు, పంచాయతీ కార్యదర్శి జోగారావు, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..

28 నుంచి సరస్ ఎగ్జిబిషన్

జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28 నుంచి అక్టోబరు 8 వరకు అఖిలభారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన (సరస్ ఎగ్జిబిషన్) నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సంబంధించి తమ ఛాంబర్‌లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లోయర్ ట్యాంకుబండ్ రోడ్డులోని మాన్సాస్ గ్రౌండ్‌ను ఎగ్జిబిషన్‌కు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ ప్రదర్శనలో మన , రాష్ట్రంతోపాటు 18 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలు, తినుబండారాలు, దుస్తులు, వస్త్రాలు, వివిధ రకాల కలంకారీ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు, గృహెూపకరణాలు, మహిళాసంఘాలు సృజనాత్మకతతో సృష్టించిన కళాకృతులను విక్రయానికి ఉంచుతున్నట్లు చెప్పారు. దీనికోసం సుమారు 220 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ఏడాదిలాగే ఇక్కడ కూడా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఇబ్బంది పడకుండా తగిన వసతి, భోజన సదుపాయాలను కల్పించాలని చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రాథమిక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ప్రదర్శన నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిఈఓ మాణిక్యంనాయుడు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ట్రాన్స్కో ఎస్ఈ లక్ష్మణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర-వేపాడ : విజయనగరం జిల్లా కలెక్టర్ గా నూతనంగా నియమితులైన ఎస్.రాం సుందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. అలాగే విజయనగరం జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తూ, శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఆదేశములు యూరియా పంపిణికై పటిష్ట చర్యలు

విశాలాంధ్ర-రాజాం: జిల్లా కలెక్టర్, విజయనగరం వారి ఆదేశాలు మేరకు విజయనగరం జిల్లా రాజాం మండలం నందు గల 14 ఆర్ఎస్కే లు, ప్రైవేటు ఫెర్టిలైజర్ షాప్ లు ద్వారా ప్రస్తుతం ఖరిఫ్ కి సంబంధించి మరియు సాగులో ఉన్న జొన్నపంటకు యూరియా పంపిణి సజావుగా కొనసాగించుటకు గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. ముద్దాడగివలస, డి ఆర్ యన్ వలస, అంతకాపల్లి, బొద్దాం, కంచరాంకు రెండు రోజులు ఆర్ఎస్కే ద్వారా మరియు ప్రైవేటు ఫెర్టిలైజర్ కు సరఫరా అయిన యూరియాను నేరుగా పంపిణి చేయుటకు గాడిముడిదాం, కొత్తవలస, సారధి కు పంపిణి చేయుటకు ప్రణాళిక బద్ధంగా ముందుగా రైతులకు టోకెన్లు జారీ చేసిన పిదప పంపిణి చేయబడును అని రాజాం మండలంకు అనుసరించియున్న మండలాలు అనగా వంగర, సంతకవిటి, రేగిడి ఆమదాలవలస, పొందూరు, జి.సిగడాం, తెర్లాం రైతులకు కోరినది ఏమనగా మీ మండల పరిధిలో వచ్చిన యూరియాకు సంబంధించి సంబందిత మండలాలులో తీసు కోనవలసినదిగా రోజువారి కార్యక్రమాలకు వచ్చి యూరియా నిమిత్తం సంబందిత షాపులు వద్ద బారులు తీరవద్దని కోరడమైనది. రాజాం మండలంలో గల అన్ని ఆర్.ఎస్.కె ప్రైవేటు ఫెర్టిలైజర్ షాప్ లు ద్వారా యూరియా సక్రమంగా పంపిణి చేయు నిమిత్తం తహశిల్దార్, రాజాం వారు, సర్కిల్ ఇన్స్పెక్టర్, రాజాం, అసిస్టెంట్ డైరెక్టర్, రాజాం మరియు అగ్రికల్చర్ అధికారి, రాజాం వారితో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇచ్చియున్నారు మరియు మండలంలో గల రైతులు యూరియా పంపిణి చేయు విషయంలో ఎటువంటి సందేహములు ఉన్న ఈ క్రింది నెంబర్లును సంప్రదించవలెను మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు పంపిణి కేంద్రములు వద్ద జరగకుండా పోలీసు, రెవిన్యూ, అగ్రికల్చర్ శాఖలు వారు సమన్వయంతో పర్యవేక్షణ జరుగుతున్నట్లు తెలియపరచడమైంది.

నామమాత్రంగా ఫిషరీస్ సమావేశం

విశాలాంధ్ర-వంగర : ఫిషరీస్ సమావేశంనకు కొట్టిశ సీతారామ ఫిషరీస్ సొసైటీసభ్యుల సమావేశం నామమాత్రంగా జరిగిందని చెప్పక తప్పదు. వంగర 20 మండలంలోమగ్గూరు గ్రామం వద్ద గల ఫిషరీస్ భవనం లోఈ సమావేశం ఫిషరీస్అసిటెంట్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అయితే నామమాత్రంగా హాజరైన సభ్యులు ఇన్స్పెక్టర్ ప్రసాద్ పై మండిపడ్డారు. ఫిషరీస్ సొసైటీ సభ్యులు 574 గాను 100 వరకుమరణించి ఉండగా ఈ అత్యవసర సమావేశం నకు కేవలం 8 ఎనిమిది మంది మాత్రమే సభ్యులుహాజరు కావడం వల్ల పలువురు ఆచ్చర్యం వ్యక్తం చేశారు.ఈ ఎనిమిది మంది సభ్యులతో ఏర్పాటైన సమావేశంలో ఫిషరీస్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఒక్కొక్క సభ్యుడు పాత బకాయిలు నాలుగుఫసలీలకుసంబధించి రూ. 13000 వేల వంతున ప్రతీ ఒక్కరూ చెల్లిస్తేప్రభు త్వానిక చెల్లించవలసిన లీజు సొమ్ము చెల్లించటం పూర్తికావస్తుందని సమావేశంలో సభ్యులను కోరారు.దీనికి సమావేశానికి హాజరైన సభ్యులు మేము ఎందుకు చెల్లించాలని ఆయన పై విరుచుకుపడ్డారు.ఈ డ్యాం వల్ల లక్షలాదిరూపాయలు లబ్ధి పొందిన పాత పాలక సొసైటీ వారిచే లీజుకట్టించే టట్లు చేయవలసినమీరు చేత కాక మమ్మును చెల్లించమనటమెంటని ఫిషరీస్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను నిలదీశారు.మేమైతే లీజు చెల్లించమని మాకు ఎన్నికలు వెంటనే జరిపించాలని సమావేశాని హాజరైన ఫిషరీస్ సొసైటీ సభ్యులు తెగేసి చెప్పారు. అంతేకాక 2023 లో డ్యాం లో కేవలం అందులో మత్స్య సంపదనుపూర్తిగా దోపిడి కోసం మద్దువలస రిజర్వాయర్ లో నీటినంత టినీ బయటకు విడుదలచేసి పూర్తిగా డ్యాంలో మత్స్య సంపదనుచేపలు దోపిడీకి అనుమతి ఇచ్చే ముందు లీజు చెల్లిస్తేతప్ప అనుమతివ్వమని ఎందుచేతను వారికి అదేశాలు ఇవ్వటం లేదో తెలియజేయాలని ఆయన్ని సభ్యులునిలదీశారు. కనీసంరెండు ఫసలీల లీజుసొమ్మయినా చెల్లించాలని ఇన్స్పెక్టర్ ప్రసాద్ భ్యులనుకోరారు. మేము చెల్లించలేమని,సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని సభ్యులు డిమాండ్ చేశారు. చేపల వేటలను నిషేధం విధించినందున మగ్గూరు గ్రామ సొసైటీ సభ్యులు తప్ప అందరూ చేపలు వేటలను చేసుకుంటున్నారని అన్నారు. సమావేశంలో ఫిషరీస్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వారి సిబ్బంది,మగ్గూరుకొండ చాకరాపల్లి, కోణంగి పాడు గ్రామాలకు చెందిన8 మంది సభ్యులు హాజరయ్యారు.

విద్యల విజయనగరంలో క్రీడలకూ ప్రత్యేక స్థానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యలకు నిలియమైన మన విజయనగరంలో క్రీడలకు కూడా ప్రత్యేక స్థానం ఉందనీ, దేహ ద్రాడుణ్యం అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది కోడి రామ్మూర్తి అని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. శనివారం ఆయన నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ కనకల ఎర్రయ్య జ్ఞాపకార్థం ఓపెన్ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ లను గత 12 సంవత్సరాలుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడల ఆవశ్యకత ఎంతైనా ఉందని, క్రీడలను ప్రోత్సహించాలని పార్టీ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన అన్నారు. ఈనెల 28 న విజయనగరంలో నిర్వహించబోతున్న ఛాంపియన్షిప్ మిస్టర్ ఆంధ్ర ట్రోఫీని ఆయన చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఛాంపియన్షిప్ కు దూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి క్రీడాకా రులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కనకల కృష్ణ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్షిప్ కి గత ఏడాది 182 మంది క్రీడాకారులు హాజరయ్యారని ఈ సంవత్సరం 250 మంది క్రీడాకారులు హాజరవుతారని దానికి తగిన విధంగా ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడీ బిల్డింగ్ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ వర్మ, సెక్రెటరీ బైక్ రమేష్, ఆర్గనైజింగ్ సభ్యులు కోట్ల రమేష్, వంశి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: వర్షా కాలంలో గ్రామాల్లో పరిసరాల పారిశుధ్యంపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారా యణ అన్నారు.మండలంలోని వీలుపర్తి వావిలపాడు గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ సారథ్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారం ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా టీమ్ గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో మొక్కలు నాటారు.అలాగే ఆయా గ్రామాలలో ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చెట్లు విరివిగా పెంచడం ప్రజలకు ఎంతో ప్రయోజకరమని వివరించారు. అలాగే గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి పరిసరాల నుండి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా క్లాప్ మిత్రులకు ఇవ్వాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అలాగే బహిరంగ మలవిసర్జన చేయరాదని ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శానాపతి లీల,అప్పారావులు, టిడిపి నాయకులు గుంటపల్లి దేముడు నాయుడు,గోగాడ జగన్నాథం నాయుడు,ఆయా గ్రామాల పెద్దలు డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు, వెలుగు ఏపిఎం సూర్యనారాయణ, ఏపీఓ ఆదిలక్ష్మి, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ జి.రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు రంగారావు, జోగారావు సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు,ఆశా వర్కర్లు, వెలుగు సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మన ఊరు మన గ్రౌండ్ సంకల్పానికి నడుంబిగించిన యువత

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మన ఊరు మన గ్రౌండ్ అనే దృఢమైన సంకల్పంతో క్రీడా మైదానాన్ని కాపాడాలని పట్టణమునుండి సుమారు 100 మంది యువత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి శనివారం వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన డాక్టర్ చిప్పాడ శేషగిరి మాట్లాడుతూ. ఇటీవల పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నూతన భవన నిర్మాణం కొరకు ఎంపీ భరత్ మరియు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శంకుస్థాపన చేయడం జరిగిందని. ఈ నూతన భవన నిర్మాణంను పీఎం ఉష ఫండ్స్ ద్వారా కడుతున్నారని.అయితే ఈ భవన నిర్మాణం అనేది క్రీడా మైదానం లోనికి వస్తుందని దీనివలన క్రీడా మైదానం యొక్క విస్తీర్ణం తగ్గిపోతుంది.ఈ క్రీడా మైదానాన్ని ఉపయోగించి చాలా మంది యువత పోలీస్, నేవీ, ఆర్మీ ఇతర ఉద్యోగాలుకి ఈ మైదానం ఉపయోగించి దేహదారుఢ్య పరీక్షల్లో విజయం సాధించారు. ఇప్పుడు ఈ క్రీడా మైదానం లోనికి భవనం రావడం వలన క్రీడా మైదానం యొక్క విస్తీర్ణం తగ్గిపోతుంది. క్రీడా మైదానము లోనికి నూతన భవన నిర్మాణం రాకుండా దాని యొక్క ప్లాను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పుణ్యగిరి డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి "రూస"నిధులు రావడం వలన చాలా భవనాలు కట్టడం జరిగింది.అలాగే ఇప్పుడు పీఎం ఉషా నిధులతో సుమారు 6 కోట్లతో ఈ నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు తర్వాత కాలంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ "రూస" నిధులు మరియు ఇతర నిధులతో కాలేజీ అభివృద్ధి చేయవలసి వచ్చినప్పుడు కాలేజీకి ఉండవలసిన వసతులలో క్రీడామైదానం లేకపోతే కాలేజ్ రావలసిన ఫండ్స్ ఆగిపోతాయి.ప్రస్తుతానికి యుజిసి ఎన్ ఏ ఏ సి ఇచ్చిన ర్యాంకింగ్ బి గ్రేడ్ లో ఉంది. కళాశాలకి విద్యతోపాటు క్రీడా మైదానం కూడా ఉండడం అనేది "రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ లో ఒక భాగం". ఇప్పుడు గనక క్రీడా మైదాన విస్తీర్ణం తగ్గిపోతుంది మనకెందుకులే అనుకుంటే భవిష్యత్తు తరాలకు గ్రౌండ్ లేక ఇబ్బంది పడుతూ యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ నుంచి వచ్చే నిధులు కూడా ఆగిపోతాయి కావున బిల్డింగ్ డిజైన్ మార్చాలని ఎమ్మెల్యే ను కలిసి వినతిని అందించామని త్వరలో ఎమ్మెల్యేని కూడా కలుస్తామని అన్నారు.

మెడికవర్ ఉచిత ఈ ఫైబ్రో స్కాన్ పరీక్షలకు విశేష స్పందన



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని తిరుమల మెడికవర్ హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న ఉచిత పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. తమ వంతు సామాజిక బాధ్యతతో తిరుమల మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం అత్యంత ఖరీదైన లివర్ పరీక్షలను ప్రత్యేక వైద్య శిబిరాలు ద్వారా ఉచితంగా నిర్వహిస్తూ వస్తోంది. తాజాగా శనివారం రూ.8 వేలు ఖరీదు చేసే ఈ ఫైబ్రో స్కాన్ టెస్ట్ లను ఉచితంగా నిర్వహించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరానికి సుమారు 90 మంది వరకు హాజరై ఉచితంగా లివర్ పరీక్షలు చేయించుకున్నారు. బీపీ, షుగర్, ఇసిజీ, ఎల్ఎఫ్ టీ తో పాటు లివర్ పనితీరును పరీక్షించే ఈ ఫైబ్రో స్కాన్ పరీక్షలను చేయించుకున్నారు. డాక్టర్ దుర్గా సాయి కుమార్ (ఎంబీబీఎస్, ఎండీ, గ్యాస్ట్రో ఎంట్రోలజీ) ప్రత్యేక వైద్య నిపుణులు ఆధ్వర్యంలో ఉచిత కన్సల్టెన్సీ తో పాటు ఉచిత పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గా సాయి కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఒకప్పుడు గుండె సమస్యలు మాత్రమే అత్యంత క్లిష్టమైనవిగా ఉండేవి. కానీ ఇప్పుడు మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ఆల్కహాలిక్ వంటి వ్యసనాలు వల్ల చిన్న వయసులోనే చాలా మంది లివర్ సమస్యల వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారు. లివర్ కి సంబంధించిన ఈ ఫైబ్రో స్కాన్ వంటి పరీక్షల వల్ల కొన్ని సమస్యలకు ముందే వాటిని గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా లివర్ ఫెయిల్యూర్ నుంచి కాపాడుకోగలుగుతామన్నారు. ఈ వైద్య శిబిరానికి పిఆర్వో మురళీ సమన్వయకునిగా వ్యవహరించగా, సిబ్బంది సేవలు అందించారు.

12వ పిఆర్సి తక్షణమే ఉపాధ్యాయులకు వేయాలి

ఫ్యాప్టో నాయకులు జెసి రాజు



విశాలాంధ్ర-రామభద్రపురం: ఉపాధ్యాయులకు 12వ పిఆర్సి తక్షణమే ప్రభుత్వం వేయాలని ఫ్యాప్టో నాయకులు జెసి రాజు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో అక్టోబర్ 7న జరగనున్న చలో అసెంబ్లీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రభుత్వము తక్షణమే మధ్యంతర భృతుని ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సమస్యలతో సతమతమవుతున్న కూ టమి ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తము చేశారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను అప్పగించకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం అప్పగించిన పనుల మీద బయటకు వెళ్లిపోవడంతో విద్యార్థులకు సక్రమంగా పాఠాలు చెప్పలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అక్టోబర్ 7న విజయవాడలో జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బొప్పే రవికుమార్ సత్య రావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

జిందాల్ నిర్వాసితుల ఫిర్యాదు పై హైదరాబాద్‌లో ఎస్సీ కమిషన్ విచారణ

పేద గిరిజన, హరిజన రైతుల న్యాయపోరాటాన్ని హేళన చేయొద్దు - ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: :బొడ్డవర మండలంలోని జిందాల్ నిర్వాసితుల సమస్య దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గల్లీ నుండి ఢిల్లీ వరకు సాగిన ఈ ఉద్యమం తాజాగా హైదరాబాద్‌లో జాతీయ గిరిజన కమిషన్ విచారణకు దారితీసింది. ఈ విషయంపై ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు జంతర్ మంతర్‌లో జరిగిన నిరసన కార్యక్రమం తర్వాత రైతులు తమ ఫిర్యాదులను జాతీయ గిరిజన కమిషన్‌కు సమర్పించగా, ఈ నెల 19న కమిషన్ విచారణకు హాజరుకావాలని పిలుపు వచ్చింది. రఘురాజుతో పాటు రైతులు దేవావరపు శ్రీరాములు, బంగారు వెంకటరమణ, జోగారావు, ఈశ్వరరావు, దేముడు పాల్గొన్నారు. విచారణలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దాట్ల కీర్తి, తహసీల్దార్ శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే జిల్లా కలెక్టర్ గైర్హాజరుపై కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది అని .గిరిజన, మానవ హక్కులకు సంబంధించిన విషయం కాబట్టి జిల్లా కలెక్టర్ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేసింది.అని అన్నారు. రైతులు కమిషన్ ముందు జిందాల్ కంపెనీ వాగ్దానాలు నిలబెట్టుకోలేదని, ఎకరాకు రూ.2,00,500 పరిహారం, ప్రతి కుటుంబానికి ఉద్యోగం, ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇళ్లు, వాటాలు, కనీస వేతనాలు వంటి హామీలు అమలు కాలేదని వివరించారు. కంపెనీ జెసిబిలతో పంటలు, చెట్లు ధ్వంసం చేయడం, పోలీసుల దౌర్జన్యం వంటి సాక్ష్యాలను పత్రాలతో, ఫోటోలతో సమర్పించారు. కమిషన్ అధికారులు వాటిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసి, హాజరైన అధికారులను వివరణ కోరారు.2005లో అనుమతులు పొందిన జిందాల్ కంపెనీ ఇప్పటికీ ప్లాంట్ ఏర్పాటు చేయలేదని, బాక్సైట్ లేదనే అబద్ధపు వాదనతో గిరిజన రైతులను మోసం చేసిందని రఘురాజు ఆరోపించారు. అదే సమయంలో అన్రాక్ కంపెనీ ఒడిశా నుంచి బాక్సైట్ తెచ్చుకుని విజయవంతంగా సంస్థను

నడుపుతున్నదని గుర్తు చేశారు.జిందాల్ కంపెనీ ఉద్దేశం ఉద్యోగాలు ఇవ్వడం కాదని, రైతుల భూములను లాక్కోవడమేనని రఘురాజు ధ్వజమెత్తారు. రైతుల కొడుకులను శిక్షణ పేరుతో పర్లాకిమిడి పంపించి, తరువాత ఉద్యోగాలు ఇవ్వకుండానే రిటైరైనట్లు ప్రకటించడంపై కమిషన్ కూడా ఆశ్చర్యపోయిందని ఆయన తెలిపారు.జంతర్ మంతర్ నిరసనతో రాష్ట్రం అంతా జిందాల్ నిర్వాసితుల సమస్యపై చర్చ జరుగుతోందని, అయితే అధికారులు కంపెనీ తరఫున మాట్లాడడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. వాస్తవ నివేదికలు ఇవ్వకపోవడం వల్లే రైతులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆరోపించారు. అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తుతానని రఘురాజు పేర్కొన్నారు. రైతులకు సహకరిస్తున్న నాయకులపై పోలీసులు జులుం ప్రదర్శించడం, బెదిరించడం తగదని అని అన్నారు.పేద గిరిజన, హరిజన రైతుల పోరాటాన్ని ఎవరూ హేళన చేయకూడదని, వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు."న్యాయం జరిగే వరకూ ఈ ఉద్యమం ఆగదు. పోలీసుల బెదిరింపులు మమ్మల్ని వెనక్కి తగ్గించలేవు" అని రఘురాజు స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ పార్కుల కోసం ప్రజాభిప్రాయం సేకరణ జరగకుండా అధికారులను మార్చడం కూడా అన్యాయం అని ఆయన విమర్శించారు."ఈ రాష్ట్రంలో ఎక్కడ భూములు కావాలి అన్నా, పేదల, దళితుల, గిరిజనుల భూములే పోతున్నాయి. ప్రజాప్రతినిధుల భూములు మాత్రం ఎక్కడా పోవడం లేదు. వారి భూముల పక్కగుండా జాతీయ రహదారులు వెళ్తున్నాయి. ఇది ఎంత అన్యాయమో ప్రజలు గ్రహించాలి" అని మండిపడ్డారు.కమిషన్ రైతుల ఫిర్యాదును నిశితంగా పరిశీలిస్తోందని, త్వరలోనే రైతులకు న్యాయం జరగబోతుందని రఘురాజు విశ్వాసం వ్యక్తం చేశారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన అభివృద్ధి పనులు వేగవంతం చేయండి :

మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు

విశాలాంధ్ర-బొబ్బిలి: పురపాలక సంఘ కమిషనరు ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగము అధికారులతో మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘ నిధులతో ద్వారా మంజూరు అయిన అభివృద్ధి పనులను త్వరితగతిన అంచనాలను తయారు చేయాలని, టెండర్లు ఖరారు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నవంబరు నెలాఖరికి సదరు పనులు అన్నింటిని పూర్తిచేయాలని, స్పెషల్ గ్రాంటు ద్వారా మంజూరైన వాటిని కూడా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో త్రాగు నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని . ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అందులకు ముందస్తు ప్రణాళికతో వెళ్ళాలని

సూచించారు. వీధి దీపములకు సంబంధించి ప్రజలు నుండి ఏమైనా ఫిర్యాదులు వస్తున్నాయా అని సంబంధిత ఎ ఈ ని అడిగి తెలుసుకున్నారు. అలాంటివి ఏమైనా ఉంటే ఫిర్యాదు వచ్చిన 24 గంటల లోపల పరిష్కరించాలని ఆదేశించారు. మంచి నీటి సరఫరాలో మరియు వీధి దీపాల నిర్వహణ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పై రెండు పనులు ప్రజలకు అత్యవసరములు గనుక వాటిని సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.సమీక్ష సమావేశంలో, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, ఎంఏఈవివిఎస్ ఎన్ గుప్తా, ఎంపి ఈఏఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణం లో అమ్మవారి పండగ జరగాలి

రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరం: శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా విజయనగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని , అమ్మవారి పండగ ప్రతి ఒక్కరి మదిలో మధుర స్మృతి గా నిలిచిపోవాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అమ్మవారి పండగ, ఉత్సవ ఏర్పాట్ల పై కలెక్టరేట్ సమావేశ మందిరం లో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పండగ కోసం నగరమంతా సుందరీకరణ చేయాలని, రహదారుల పై గుంతలు లేకుండా చూడాలని, అతిథుల పట్ల ప్రొటోకాల్ సక్రమంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఏడాది గత ఏడాది కన్నా అధికంగా మహిళలు వచ్చే అవకాశం ఉందని, రెగ్యులర్ ప్రయాణాలకు ఇబ్బంది కలగకుండా అన్ని రూట్లలో బస్సు లను ఏర్పాటు చేయాలని తెలిపారు.

విజయనగరం ఉత్సవాల పై మాట్లాడుతూ గత ఏడాది ఏఏ కార్యక్రమాలు నిర్వహించామో అంతకన్నా గొప్పగా ఈ ఏడాది నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమాల వివరాలను, అందుకు ఎంత మొత్తం నిధులు ఖర్చవుతాయో వివరంగా నోటు తయారు చేయి ప్రణాళికా బద్దంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పని చేయాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా పిల్లల్ని ప్రోత్సహించాలని తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు అదితి గజపతిరాజు మాట్లాడుతూ పండగ ను, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సాధారణ భక్తులకు ఉచిత దర్శనాలను కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ వి.ఐ.పి లను గర్భ గుడిలో ఒక్క నిమిషం కన్నా ఎక్కువ కాలం ఉండకుండా త్వరగా పంపడం వలన సాధారణ భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడవచ్చునన్నారు. ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, చెత్తను వెంట వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. గుంతలు పూడ్చడం, పచ్చదనం, విద్యుత్ కాంతులు, సుందరీకరణ , టాయిలెట్లు ఏర్పాటు తదితర పనులన్నీ ముందే జరగాలన్నారు.సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాల పై వివరించారు. ఈ ఏడాది కూడా అదే వేదికల వద్ద అవే కార్యక్రమాలు నిర్వహించడానికి వేదికల వారీగా ఇంచార్జ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. సోమవారం వేదికల వారీగా కార్యక్రమాలకు తుది రూపం వస్తుందని అన్నారు. క్రీడలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ఫేర్, కవి సమ్మేళనం , జానపద కళా ప్రదర్శనలు, నాటికలు, నాటకాలు, పుష్ప ప్రదర్శన, సరస్ ఎక్సిబిషన్ తదితర కార్యక్రమాలను యదా విధిగా నిర్వహించడానికి సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి సౌమ్య లత, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, అసిస్టెంట్ కమీషనర్ శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మనుగడ కోల్పోయే భయంతో వైసిపి అసత్య ప్రచారాలు : టిడిపి తెలుగు యువత

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని, ఇకనైనా వాటిని ఆపాలని టిడిపి తెలుగు యువత నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం విజయనగరం అశోక్ బంగ్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గంటా రవి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకుండా జిల్లాల్లో కూడా వైసిపి మనుగడ కోల్పోతుందనే భయంతో మెడికల్ కాలేజీ ప్రైవేటుపరం అవుతోందని అబద్ధాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోషా హాస్పిటల్‌లో ఆక్సిజన్ ప్లాంట్, లిఫ్ట్, వాటర్ ప్లాంట్, ఇంక్యుబేషన్ పిరియడ్ వంటి ఆధునిక సదుపాయాలను తెలుగుదేశం పార్టీ హయాంలోనే అశోక్ గజపతిరాజు, ప్రస్తుత ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి గజపతిరాజు ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. అదేవిధంగా మహారాజ హాస్పిటల్‌ను 100 పడకలతో ప్రారంభించి, 300 పడకల వరకు విస్తరించారని, కోటి రూపాయల విలువైన అధునాతన పరికరాలు అందించారని వివరించారు.తెలుగు యువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గొలగాని సురేంద్ర మాట్లాడుతూ, 2021 నుండి 2024 మార్చి వరకు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీ కోసం కేవలం 86 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని, అయితే టిడిపి

ప్రభుత్వం జూన్ 1 నుండి నేటివరకు 96 కోట్లు వెచ్చించి ఆధునిక పరికరాలు, సిబ్బంది నియామకాలు చేపట్టిందని వెల్లడించారు. వైసిపి నాయకులు ముందు భాగాన్ని మాత్రమే చూపించి వెనుక ఉన్న వాస్తవ స్థితిని దాచిపెడుతున్నారని విమర్శించారు. పట్టణ యువత అధ్యక్షులు మాతా బుజ్జి మాట్లాడుతూ, వైసిపి నాయకులు చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం పేరుతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, కానీ వాస్తవానికి ప్రజా సమస్యలపై అవగాహన లేకపోవడంతో పేకాట శిబిరాల తరహాలో వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వివాదాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. త్వరలోనే "చలో జైలు" వైసిపి నేతలకు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు, మండల ప్రధాన కార్యదర్శి మజ్జి పైడిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల ప్రవీణ్, పైలా మహేష్, తదితరులు పాల్గొన్నారు. ..

నేటి నుండి తాగునీటి సరఫరా యధాతరం

కమిషనర్ రామప్పలనాయుడు

విశాలాంధ్ర-రాజాం: రాజాం మున్సిపాలిటీ ప్రాంత ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి రేగిడి పంపు హౌస్ వద్ద నీటి పంపింగ్ చేసే మోటారు మరమ్మత్తులు పూర్తి అయినందువలన నేటి నుండి మంచినీటి సరఫరా యధాతరంగా జరుగునని ఈ విషయాన్ని ప్రజలు గమనించవలనని కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు.

కొత్తవలస హైస్కూల్ కి 10కంప్యూటర్ల వితరణ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించేందుకు గానూ మండలంలో గల శారద మెటల్స్ అండ్ అల్లాయ్స్ లిమిటెడ్ వైజాగ్ నైట్స్ రౌండ్ టేబుల్ 223, వైజాగ్ నైట్స్ లేడీస్ సర్కిల్ 189, మరియు టెక్విస్సెన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంయుక్త సహకారం, ఆర్థిక సౌజన్యంతో 10 కంప్యూటర్లతో పాటు పూర్తి ఫర్నిచర్‌ను వితరణగా అందజేశారు. శనివారం పాఠశాలలో ఎంఈఓలు జి.శ్రీదేవి, బండారు శ్రీనివాసరావు, హెచ్.ఎం సి.హెచ్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శారద పరిశ్రమ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ శారద, రౌండ్ టేబుల్ చైర్మన్ వికాస్ భారతీయ, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు జైశ్రీ హిరావత్ (చైర్‌పర్సన్, లేడీస్ సర్కిల్), సందీప్ రెడ్డి, రవి బజాజ్, సచిన్ ఆర్య తదితరుల చేతులమీదుగా కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నీరజ్ శారదా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు అన్ని అంశాలలో రాణించడం ముఖ్యమని, విద్యార్థి దశ నుంచే కష్టపడి సాధించాలనే పట్టుదలతో నైపుణ్యత కలిగిన విద్యను అభ్యసించాలన్నారు. శారద పరిశ్రమ ద్వారా విద్యార్థుల ఉన్నతికోసం మరిన్ని అభివృద్ధి పనులు చెప్పడతామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు కంప్యూటర్లు అందజేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యాశాఖ తరపున వారిని సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో శారద పరిశ్రమ ప్రతినిధులు సన్యాసిరావు, జి.శంకరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం: ఈఈ సురేష్ కుమార్

విశాలాంధ్ర-రాజాం: రాజాం పాలకొండ రోడ్డులో రోడ్డు విస్తరణలో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కుమార్ తెలిపారు. పాలకొండ రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గురజాడ వెంకట అప్పారావు జయంతోత్సవం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల నారాయణ పబ్లిక్ స్కూల్ లో 163వ గురజాడ వెంకట అప్పారావు జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది.

ముందుగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది 'గురజాడ అప్పారావు గారి చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులు. అర్పించి " సమాజ వెలుగు జాడ గురజాడ" అని నినదించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు ఆధ్వర్యంలో గురజాడ రచించిన దేశభక్తి గేయాన్నివిద్యార్థులతో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షులు ఆర్.బి రామానాయుడు మాట్లాడుతూ సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుభాషా సేవాసంఘం . అరి. బి. రామానాయుడు మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుడు గురజాడ అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహనా కార్యక్రమం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,పెదమానాపురం శాఖ ఆ గ్రామంలో శనివారం నిధూ వారోత్సవాలు, జనసురక్ష కార్యక్రమాలపై అవగాహన కల్పించేందకు గ్రామ సభ నిర్వహించారు .ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది శాఖధికారి మాట్లాడుతూ ఖాతాదారులు తమ ఖాతా వివరాల గొప్యత, లావాదేవీలు అలాగే సైబర్ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తముగా ఉండాలని, అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పథకాలుతో కుటుంబానికి భద్రత కల్పించాలని మరియు ఆధార్ మొదలగు వివరాలను ఎప్పటికప్పుడు ఆయా శాఖలకు వెళ్లి అప్డేట్ చేయించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం సిబ్బంది కె సునీల్ వర్మ, సాయిసుధాకర్, కిరణ్ శాఖధికారి షణ్ముఖ రావు మరియు గ్రామ పెద్దలు తో పాటు అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.

200మంది దివ్యాంగులకు కృత్రిమ ఉపకారణాలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస: విర్కో ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో మండలంలోని మంగళపాలెం గ్రామంలో గల శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్, ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 200మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్ళు, చేతులు, ఉపకారణాలను విర్కో ఫౌండేషన్ జి.ఎం టి.ప్రవీణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల ఉన్నతి కోసం జగదీశ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఫణీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-కొత్తవలస : మహిళల ఆరోగ్యం పరిరక్షించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. కొత్తవలస పిహెచ్సి వైద్యధికారిణి డాక్టర్ సీతల్ వర్మ, చింతలపాలెం గ్రామ సర్పంచ్ మాకెన సీతారామపాత్రుడు(నవీన్) ఆధ్వర్యంలో శనివారం చింతలపాలెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలకు గొప్ప వరమని అన్నారు. మహిళలు ఆరోగ్యాంగా ఉంటేనే దేశం అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 180మందికి పైగా వైద్యసేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్టాల్ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పేరపురం సచివాలయంలో 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలం పేరపురం సచివాలయంలో 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు దృష్ట్యా దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు విశేష స్పందన చూపారు.గ్రామ సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి, జనసేన నాయకులు కొలిచిన శరత్, బూర సతీష్, కొలిచిన రమేష్, కూటమి నాయకులు పాల్గొని అభియాన్ ముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. ప్రమీలాదేవి, డా. కృష్ణ చైతన్య, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది అరుణ, కనకరత్నం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.